IB DIPLOMA PROGRAMME
PROGRAMME DU DIPLÔME DU BI
PROGRAMA DEL DIPLOMA DEL BI

M05/1/A1TEL/SP1/TEL/TZ0/XX

22050511

**TELUGU A1 – STANDARD LEVEL – PAPER 1**
**TÉLOUGOU A1 – NIVEAU MOYEN – ÉPREUVE 1**
**TELUGU A1 – NIVEL MEDIO – PRUEBA 1**

Tuesday 3 May 2005 (morning)
Mardi 3 mai 2005 (matin)
Martes 3 de mayo de 2005 (mañana)

1 hour 30 minutes / 1 heure 30 minutes / 1 hora 30 minutos

---

INSTRUCTIONS TO CANDIDATES

- Do not open this examination paper until instructed to do so.
- Write a commentary on one passage only. It is not compulsory for you to respond directly to the guiding questions provided. However, you may use them if you wish.

INSTRUCTIONS DESTINÉES AUX CANDIDATS

- N’ouvrez pas cette épreuve avant d’y être autorisé(e).
- Rédigez un commentaire sur un seul des passages. Le commentaire ne doit pas nécessairement répondre aux questions d’orientation fournies. Vous pouvez toutefois les utiliser si vous le désirez.

INSTRUCCIONES PARA LOS ALUMNOS

- No abra esta prueba hasta que se lo autoricen.
- Escriba un comentario sobre un solo fragmento. No es obligatorio responder directamente a las preguntas que se ofrecen a modo de guía. Sin embargo, puede usarlas si lo desea.

*ఒక దానికే వ్యాఖ్యానం రాయండి. మార్గదర్శకంగా ఇచ్చిన ప్రశ్నలకు మీరు నేరుగా సమాధానం ఇవ్వాల్సిన పనిలేదు. అయినప్పటికీ, వాటిని ప్రాతిపదికగా చేసుకుని మీరు వ్యాఖ్యానించేందుకు వీలుగా వాటిని ఇవ్వడమైనది.*

**1.** (a)

"ఈళ్లిట్లా సచ్చి సాధించేదేంది? చాతకాని పనులు కాకపోతే " అన్నాడు ప్రకాశం.

ఆ మాటకు సుబ్బారెడ్డి చిన్నగా నవ్వాడు. ప్రకాశం వైపు చూచి చిన్నగా నిట్టూర్చాడు. "నీకు అన్ని విషయాలలోనూ అనుభవం తక్కువ. ఉద్యోగానుభవం లేదు. జీవితానుభవం లేదు. ప్రపంచానుభవం తక్కువ. కాదంటావా? నువ్వన్న మాట అట్లా వుంది మరి. నేను ఇట్టాంటి కేసులు చాలా చూశాను. బావిలో పడి చచ్చిపోయిన వాళ్ళూ, వురి వేసుకున్న వాళ్ళూ, విషం తిన్న వాళ్ళూ, నిప్పంటించుకొన్న వాళ్ళూ ఎంతో మంది ఇట్లా విలువైన ప్రాణాల్ని బలవంతంగా తీసుకుంటున్నారంటే, దానికి బలమైన కారణం ఏమీ లేకుండా ఎట్లా వుంటుంది? నా సర్వీసులో ఇట్టాంటి చావులు ఎన్నో చూశాను. అభిమానవతి అయిన ఆడది ఈ ప్రపంచంలో బ్రతకటం కష్టం అని తెలుసుకున్నాను. రోషం వున్నవాడు ఈ డిపార్టుమెంటులో నెట్టుకురావటం ఎంత కష్టమో అట్లా అన్నమాట..." అని రెండు నిముషాలాగాడు మాట్లాడకుండా.

ప్రకాశం అతనివైపు చెప్పమన్నట్లు చూశాడు.

సుబ్బారెడ్డి తిరిగి చెప్పటం ప్రారంభించాడు. "ఆడది చావటానికి ఎన్నో కారణాలు. పెళ్ళయిన ఆడదానికి అత్తమామల, ఆడపడుచుల వేధింపులు తట్టుకోవటం మాటలు కాదు. ఆ బాధ దానికే తెలుసు. మగోడు ఏ నాటికీ ఆడదాని బాధ అర్థం చేసుకోలేడు. పోలీసోడి మానసిక శారీరక వేదనల్ని కనీసం ఆడిపెళ్ళాంగూడా అర్థం చేసుకోలేనట్లే ఇది కూడా. సరే ఇదిట్లావుంచు. ఆడదాని విషయంలో అత్తా ఆడబడుచులతోపాటు మొగుడు కూడా దాన్ని హింస పెట్టేవాడైతే ఇక అది బ్రతికుండీ చచ్చిన దానితో సమానమే. 'ఈ బాధంతా ఎందుకు?' అనుకున్న అభిమానవతి, 'ఎప్పుడో ఒకప్పుడు చావాల్సిందేగా' అనుకుంటే ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటుంది. పెళ్ళయ్యాక ఆడదానికి అత్తవారిల్లేగా అంతా, బతికినా, చచ్చినా అక్కడే. కన్నవారింటికి చుట్టపుచూపుగా రావటమేగానీ కష్టకాలంలో రావటానికి వీల్లేదు. వాళ్ళు రానివ్వరు. ఇక మెట్టినిల్లే అంతా. పెళ్ళయిందాకా తల్లిదండ్రుల అండతో, పెళ్ళయ్యాక మొగుడి అండతో, ముసలితనంలో కొడుకుల, లేకపోతే అల్లుళ్ళ నీడలో బతకాల్సిందే. అభిమానాన్ని చంపుకొని బతకే పరిస్థితి తప్ప. ఒకళ్ళ కింద బతుకుతూ సొతంత్రంగా జీవించటానికి వీలు ఎక్కడుంటుంది? మనం ఎట్లా వుంటున్నామో ఇందులో, ఆడది కూడా అక్షరాలా అంతే. కనీసం తన విషయంలో కూడా తను ఒక స్వతంత్ర ఆలోచన చెయ్యటానికి అవకాశం లేదు. అన్ని విషయాల్లోనూ ఆడది మగాడి మీద ఆధారపడి రోజులెల్ల దీయాల్సిందే. కాని ఇంకోడి కష్టాన్ని అది తినటం లేదు. నువ్వు గూడా చూసే వుంటావ్ బాగా. ఆడదానికి కొద్దిగా పనిచేసే వయసొచ్చింతర్వాత ఏదో ఒక పనికి పోతానే వుంటది. లేకపోతే కొంపలో గాడిద శాకిరి సేత్తా వుంటది. తను కాయకష్టం చేసి, తనకు కావాల్సిన తిండిని తను సంపాదించుకుంటున్నట్టేగా. ఆ లెక్కకొస్తే ఇంకా ఎక్కువ సంపాదించుకుంటున్నట్టే. నేను చెప్పేది కూలీనాలీ సేసుకొనేవాడి పెల్లాం సంగతే కాదు, బాగా వున్న మోతుబరి రైతు పెల్లాం కూడా ఇంటి పనీ వంట పనీ చెయ్యాల్సిందే. అంటే కష్టపడాల్సిందే. ఆసాముల్లాగా కాలుమీద కాలేసుకుని కూసునే ఆడోల్లు, ఏ జమీందారీ కుటుంబాల్లోనో వుంటారు. సరే ఇంత కష్టపడ్డా ఆడది తినటం తినకపోవటం అనేది మగోడి ఇష్టం మీద ఆధారపడి వుంటుంది. ఈడు పెట్టే శరీర కష్టాన్ని కొంత కాలం భరించగలదుగానీ, మానసిక వేదనను ఎంతో కాలం తట్టుకోలేదు. మగోడికి ఎదురు తిరిగి బతకటం అయ్యేపని కాదు. అట్టాంటప్పుడు మిగిలేది ఆత్మహత్యేకదా. నా అనుభవంలో నేను చూసిన చావులన్నీ అట్టాంటియ్యే" అన్నాడు సుబ్బారెడ్డి.

ప్రకాశం వింటూ వుండిపోయాడు. అప్పటివరకూ నిప్పులు చెరిగిన సూర్యుణ్ణి మేఘాలు అడ్డుకున్నాయి. పొలాల మీదినుండి వచ్చే గాలి చల్లగా తగులుతోంది చెమట పోసిన శరీరాలకు. వేగంగా నడవలేక చిన్నగా నడుస్తున్నారు ఇద్దరూ. ప్రకాశం సుబ్బారెడ్డి మాటల్ని జాగ్రత్తగా విన్నాడు. 'తెలివయినవాడే మొత్తంమీద' అనుకున్నాడు.

"అయితే బాగానే వుంది మీరు చెప్పింది. కాని అభిమానం చంపుకొని బ్రతకటం వెంటనే కాకపోయినా రోజులు గడిచేకొద్దీ అలవాటు కాదా?" అడిగాడు ప్రకాశం.

ఆ మాటకు 'కాదు' అన్నట్టు తల వూపాడు సుబ్బారెడ్డి. "ఎక్కడి దాకానో ఎందుకు. మన ఉద్యోగాల సంగతే చూడు. మనల్ని పురుగుల్లాగా కూడా చూడరు మన ఆఫీసర్లు. నాకు పాతిక సంవత్సరాల సర్వీసుంది. నేను కూడా నీలాగే కొత్తలో అట్లాగే అనుకున్నాను. రోజులు గడిచే కొందీ పరస్థితులకు అనుకూలంగా మారిపోతాననీ, ఉడుకు రక్తంలో ఈ అభిమానం సహజమనీ, వయస్సుడిగాక నేను మానసికంగా అంతగా బాధ పడననీ అనుకున్నా. కానీ ఏమాత్రం మార్పు లేదు ఇప్పటికి కూడా. అప్పటికన్నా ఇప్పుడే ఇంకా బాధ ఎక్కువగా వుంటోంది. ఎక్కువ మానసిక క్షోభ అనుభవిస్తున్నా. నేనొక్కడ్నే కాదు. ఎవడో నూటికి కోటికి ఒక్కడు సీమూ, నెత్తురు లేనోడు మినహా మిగిలినవాళ్ళంతా కూడా, ముఖ్యంగా డిపార్టుమెంటులోని క్రిందస్థాయి ఉద్యోగులంతా కూడా, ఈ రకమైన బాధ అనుభవిస్తున్న వాళ్ళే. ఎంత ఓర్చుకుందామన్నా మనస్సు వుండబట్టదు. మనమీద వాళ్ళ దౌర్జన్య పూరితమైన అధికార చలాయింపులను ఏమాత్రం సహించలేము. కారణమేమిటి? అభిమానమనేది మన రక్తంలోనే వుంటుంది. మనిషి చచ్చిపోయినప్పుడు మాత్రమే అది వాడితోపాటు పోతుంది. అంతవరకూ అంతే. ఒక మనిషి మీద ఇంకొకడు పెత్తనం చలాయించటం ఎవడూ సహించడు. అలా సహిస్తూ పడి వుంటున్నామంటే మన పరిస్థితులే కారణం. ఆడదానిలాగానే మనం కూడా ఆఫీసర్ల దయాదాక్షిణ్యాల మీద బ్రతుకులు వెళ్ళమారుస్తున్నాం. మనం కష్టంపడకుండా మనకెవరూ ఉచితంగా జీతాలు ఇవ్వడం లేదు. అయినా మన తిండి, మన సుఖం, మన ఆనందం మన చేతుల్లో లేవు. మన బ్రతుకులే మన ఇష్ట ప్రకారం వెళ్ళదీయలేకపోతున్నాం. కేవలం అభిమానాన్ని చంపుకొని బ్రతికే విషయమే కాదు. ఇంకా చాలా విషయాలు అంతే...".

— స్పార్టకస్, ఖాకీ బతుకులు (2nd edition 1998) నుంచి

– వ్యాసంలో ఆవిష్కరంచబడిన సమస్యల ప్రాధాన్యతను అన్వేషించండి.

– వ్యాసంలో ఆవిష్కరంచబడిన స్త్రీ మనుగడపై వ్యాఖ్యానించండి.

– ఈ వ్యాసంలో పోలికలను రచయిత ఎలా ఉపయోగించాడో చర్చించండి.

– వ్యాసంలోని కథనం మీ అవగాహనకు ఎలా దోహదపడిందో వివరించండి?

**1.** (b)

"డీ హ్యూమనైజేషన్! డీ హ్యూమనైజేషన్!
గాజు సీసా గాజు సీసా
రక్తంతో నిండిన సెలైన్ సీసా మనిషి
నగరం మీదెవరో పగల గొట్టారు
మనిషి నాడి మనిషికి అందదు
నా కళ్లు నాదగ్గర లేవు నా కాళ్లు నాదగ్గర లేవు ....
నా జీవితం జేబులో ఏ ఫ్యాక్టరీదీ మురికి?
ఎవరు వదిలారు నా రక్తనదీ ప్రవాహంలో క్లోరిన్ ....
నా పెళ్లాం ఏడుస్తోంది, వినకూడదు వినకూడదు
పొద్దున్నే పేపర్లో నా కొడుకు ఆత్మహత్య, చదవకూడదు చదవకూడదు
సైంటిఫిక్ వే ఆఫ్ లివింగ్, దేన్నీ పట్టించుకోగూడదు ....
గణేష్ నిమజ్జనం గణేష్ నిమజ్జనం
బక్రీద్ బక్రీద్ ఖలిస్తాన్ ఖలిస్తాన్
నాకేమీ  తెలీదు ఎవరు పెంచారు నాలో ఈ శక్తుల్ని? ....
లాఠీలు లాఠీలు తూటాలు తూటాలు కాల్పులు కాల్పులు
డీ హ్యూమనైజ్డ్! డీ హ్యూమనైజ్డ్!
నన్నెవరో ఓట్ల కోసమే చంపేశారు
నన్నెవరో అదనపు విలువల కోసమే చంపేశారు"

— వసీరా

— లోహనది (*1989.* ఝరీ పొయెట్రీ సర్కిల్, హైదరాబాదు: 1-6 - పాపినేని శివశంకర్ సాహిత్యం మౌలిక భావనలు. *1996.* పాపినేని ప్రచురణలు, గుంటూరు: 133-134) నుంచి

— కవితలో పేర్కొనబడిన ప్రధానాంశాలు ఏవి?

— కవితలోని నేపథ్యం మీ అవగాహనకు ఏ విధంగా దోహదపడిందో వివరించండి?

— కవితలోని వ్యక్తికి, వర్ణింపబడిన వ్యవస్థకూ ఎలా ముడిపెట్టబడింది?

— ఒక పాఠకుడిగా ఈ కవిత మీలో ఏ ఆలోచనలను, అనుభూతులను రేకెత్తిస్తోంది?